క్లుప్తంగా

భూ పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష


మాట్లాడుతున్న తహసీల్దార్ అమరనాథ్

రొంపిచెర్ల: మండలంలో భూ పంపిణీకి చేపట్టిన ఏర్పాట్లపై తహసీల్దార్ అమరనాథ్ సోమవారం సమీక్షించారు. భూమి కోసం పేదలు అందించిన దరఖాస్తులను పరిశీలించి రికార్డులను సిద్ధం చేయాలని వీఆర్‌ఓలను ఆదేశించారు. ఆయా భూముల వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాలను సకాలంలో దరఖాస్తుదారులకు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీటీ వెంకటరమణారెడ్డి, ఆర్‌ఐ అబ్దుల్ ఖాదర్, ఏఎస్‌ఓ రాజేశ్వరి, వీఆర్‌ఓలు పల్లవి, శ్రీనివాసులు, రమణ, ప్రసాద్, ఎల్లప్ప పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా వేళల మార్పు


ఏఈ మహేందర్‌రెడ్డి

సోమల: మండలంలో వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరా వేళలను మార్పు చేసినట్లు ట్రాన్స్ కో ఏఈ మహేందర్ రెడ్డి సోమవారం వెల్లడించారు. గ్రూప్–ఏ ఉదయం 4 నుంచి 9 వరకు, మధ్యాహ్నం 12 నుంచి 4 వరకు ఉంటుందన్నారు. గ్రూప్–బి కింద ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు, 3 నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరఫరా చేయనున్నట్లు వివరించారు. మారిన వేళలను రైతులు గమనించాలని సూచించారు.

నేటి నుంచి చిట్రెడ్డిపల్లెలో గంగ జాతర


విశేషాలంకరణలో అమ్మవారు

చౌడేపల్లె : మండలంలోని చిట్రెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం నుంచి రెండురోజుల పాటు గంగజాతర నిర్వహించనున్నారు. మంగళవారం రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కల్యాణం జరిపించనున్నారు. అనంతరం అమ్మవారిని నడివీధిలో కొలువుదీర్చి బుధవారం సాయంత్రం వరకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. ఈ మేరకు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

చీరల పంపిణీ



పలమనేరు: పట్టణంలోని గంటావూరులో రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు చీరలు, వంట సామగ్రిని సీతారామయ్య సహకారంతో లయన్స్‌క్లబ్ నిర్వాహకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రవి పూసల, నరేంద్రశెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఈడ్గాలో తాగునీటి సౌకర్యం


బోరు ప్రారంభిస్తున్న సర్పంచ్ ఇబ్రహీంఖాన్

రొంపిచెర్ల: మండలకేంద్రంలోని ఈద్గాలో తాగునీటి సౌకర్యం కల్పించారు. సోమవారం ఈ మేరకు బోరుకు మోటారు బిగించి నీటి సరఫరాను సర్పంచ్ ఇబ్రహీంఖాన్ ప్రారంభించారు. ముస్లింల కోరిక మేరకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాగునీటి బోరుకు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో తాగునీటి కల్పించడంతో ముస్లింలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కరీముల్లా, చిన్న నాగరాజా, లక్ష్మయ్య, మహబుబ్‌బాషా, మస్తాన్, సాదిక్, మల్లికార్జునరెడ్డి, మహ్మద్‌అలీ, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పలమనేరు: వారం రోజులుగా ఎండల తీవ్రత పెరిగినందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ చంద్రశేఖర్ సూచించారు. కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి జనార్దన్, సభ్యులు దిల్‌షాద్, మణి, రఘు, వరదరాజులు, రామచంద్ర, వాసు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ చంద్రశేఖర్

పలమనేరు అభివృద్ధే లక్ష్యం

- పట్టణంలో అన్ని వీధులకు రోడ్లు వేశాం
- నాటిపాలనకు నేటి పాలనకు తేడా చూడండి
- రూ.1.07కోట్ల బీటీ, సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటేగౌడ


పలమనేరులో బీటీరోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. పట్టణంలో రూ.1.07 కోట్లతో నిర్మించిన 13 బీటీ, సీసీ రోడ్లను మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, కౌన్సిలర్లు, నాయకులతో కలసి సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానిక బసవన్నకట్ట, బోయవీధి, కంసల వీధి, తహసీల్దార్ వీధి, కసాయివీధి, సుబ్బన్నమిషన్, కిట్టన్నమిషన్, అయ్యాకన్న, చైతన్య స్కూల్, కేవీఎస్ వీధి, సూరప్పవీధి, బజారువీధుల్లో బీటీ, సీసీరోడ్లను ఆయన పూజలు చేపట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వంలో భాగంగా సచివాలయాలను రూ.2.5 కోట్లను ముఖ్యమంత్రి నిధులనుంచి మంజూరు చేయగా వాటితో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గతంలో పట్టణంలో గుంతలమయమైన వీధులను చూసిన జనం నేటి తారు రోడ్లను చూస్తే అభివృద్ధి ఏంటో తెలుస్తుందని చెప్పారు. నాటి పాలనకు నేటి ప్రభుత్వ పాలనకు తేడాను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మాకమాల్, కిరణ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ, కౌన్సిలర్లతోపాటు మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డీఈ పుష్పగిరినాయక్, ఆస్పత్రి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, సభ్యులు ముజ్జు, గంగమ్మగుడి చైర్మన్ నరేష్, నాయకులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నదే


పత్రపల్లెలో పర్యటిస్తున్న సర్పంచ్ కోదండరాజు


కోగిలేరులో ప్రచారం చేస్తున్న నేతలు

సోమల: ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సర్పంచ్ కోదండరాజు, ఎంపీటీసీ సభ్యుడు అపరాజిత కొనియాడారు. సోమవారం ఆవులపల్లె పంచాయతీ పత్రపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అన్నెమ్మగారిపల్లెలో రమణారెడ్డి, పేటూరులో ఎంపీటీసీ సభ్యులు సర్వేశ్వరమ్మ, వేణుగోపాల్‌రెడ్డి, 81 చిన్న ఉప్పరపల్లెలో సర్పంచ్ శీలం సిద్దులమ్మ, ఎంపీటీసీ సభ్యులు సరస్వతమ్మ, ఎస్.నడింపల్లెలో సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

రెండోసారి సీఎంగా చేసుకుందాం

పెద్దపంజాణి: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రెండోసారి సీఎంగా చేసుకుందామని సర్పంచ్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని కోగిలేరు సచివాలయం పరిధిలోని కోగిలేరు గ్రామంలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్ రెడ్డి, గౌతం రెడ్డి, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

చౌడేపల్లె : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ రామమూర్తి తెలిపారు. సోమవారం సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, బోయకొండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నారాయణ, సర్పంచ్ వరుణ్‌భరత్‌తో కలిసి చౌడేపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమాన్ని వివరిస్తూ, ప్రజలతో మమేకమవుతూ ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించారు.

సదుం : మండలంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి మిస్డ్ కాల్ చేయించారు.

ఆధార్ అప్‌డేషన్‌కు అవకాశం

పలమనేరు: ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకొనేందుకు పట్టణంలోని కొత్తపేట, గంటావూరు, రాజీవ్‌నగర్ సచివాలయాల్లో నేటి నుంచి ప్రత్యేక సేవలు అందుబాటులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2010నుంచి 2016 వరకు ఎటువంటి డాక్యుమెంట్లు ఇవ్వకుండా ఆధార్ పొందినవారు విధిగా అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాలని స్పష్టం చేశారు. అప్‌డేట్ చేసుకోకుంటే ఆధార్‌కు లింకున్న అన్ని సేవలు ఆగిపోతాయని హెచ్చరించారు.

పంటకు పరిహారం పంపిణీ


చెక్కు అందుకుంటున్న బాధితురాలు

సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లెకు చెందిన రమణమ్మ పంటను ఇటీవల ఏనుగులు నాశనం చేశాయి. ఈ క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన రూ.11,250 వేల పరిహారాన్ని బాధితురాలికి ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్‌ఆర్ రాజారెడ్డి, ఫారెస్ట్ బీట్ అధికారి రామచంద్రయ్య పాల్గొన్నారు.

జాబ్ కార్డుదారులకు ‘ఉపాధి’


అవగాహన కల్పిస్తున్న ఏపీడీ వరప్రసాద్

చౌడేపల్లె: జాబ్ కార్డుదారులందరికీ ఉపాధి పనులు అందిస్తున్నామని డ్వామా ఏపీడీ వరప్రసాద్ తెలిపారు. సోమవారం లద్దిగం పంచాయతీలో సర్పంచ్ కృష్ణారెడ్డితో కలిసి ఉపాధి సిబ్బంది, కూలీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి పనులపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. సుమారు 5 గంటల పాటు పనిచేస్తే రోజూ రూ.272 కూలి పొందవచ్చని, ప్రతి ఇంటికీ వంద పనిదినాలు పొందే అవకాశం ఉందని వెల్లడించారు. సమావేశంలో ఏపీఓ శ్రీనివాస్ యాదవ్, జేఈ ధనుంజయుడు, టీఏలు సయ్యద్‌బాషా, అమరనాథ్ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు

పులిచెర్ల(కల్లూరు): కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యాబోధన సాగుతోందని ప్రధానోపాధ్యాయుడు పోకల తాతయ్య తెలిపారు. సోమవారం చల్లావారిపల్లె, మతుకువారిపల్లెలో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. కల్లూరు హైస్కూల్‌లో మహిళా జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారని, పిల్లలను అక్కడ ఇంటర్‌లో చేర్పించాలని కోరారు.

సింగిల్ విండో చైర్మన్‌గా శ్రీరాములురెడ్డి


శ్రీరాములు రెడ్డిని సత్కరిస్తున్న జెడ్పీ చైర్మన్

వి.కోట: స్థానిక సింగిల్ విండో చైర్మన్‌గా శ్రీరాములరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక డీసీసీబీ ఆవరణలో చైర్మన్, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు. దీనికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు హాజరై శ్రీరాములరెడ్డిని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ప్రత్యేక సలహాదారుడు ఎస్‌ఏ గౌస్, ముదందొడ్డి సింగిల్ విండో చైర్మన్ గోపిరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన


పలమనేరు: అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది


కుప్పం : మాక్ డ్రిల్ చేస్తున్న ఫైర్ సిబ్బంది

పలమనేరు: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక సిబ్బంది స్థానిక ఎంవీఆర్ కళాశాలలో సోమవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన, తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యక్ష్యంగా చేసి చూపెట్టారు. ఇళ్లలో గ్యాస్‌లీకై అగ్నిప్రమాదాలు సంభవించినపుడు వెంటనే చేపట్టాల్సిన పనులను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ మనోహరన్, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

పుంగనూరు : పట్టణంలోని శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై సోమవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఫైర్ అధికారి సుబ్బరాజు మాటాల్డుతూ బావులు, పూడిక ఉన్న చెరువుల్లో ఈతకు వెళ్లకూడదని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు సంభవించినా వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. అత్యవసరవేళల్లో 08581–253101, 101 నంబర్లకు తెలియజేయాలని సూచించారు.

అప్రమత్తంగా ఉండాలి

కుప్పంరూరల్: వేసవిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌పై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు, ఈత ప్రమాదాలు, గ్యాస్ లీకేజీ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులు ఈతకు వెళ్లే సమయంలో బావి, చెరువు లోతు, అందులో వ్యర్థాలు ఏమైనా ఉన్నాయా? అనే విషయాలు తెలుసుకుని వెళ్లాలన్నారు. విద్యుత్ వైర్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్యాస్ లీకేజీని ఎలా ఎదుర్కోవాలో మాక్ డ్రిల్ ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఫైర్ సిబ్బంది రామ్మూర్తి, మణి, సత్య, రెడ్డెన్న, లక్ష్మీనారాయణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భరత్


కరపత్రాలను అందిస్తున్న నాయకులు

కుప్పంరూరల్: కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం మండలంలోని పైపాళ్యం పంచాయతీలో పైపాళ్యం, కదిరప్పగుడిఓని, సత్యానగర్, చిన్న ఓని, పెద్ద ఓని, చిన్నబొగ్గుపల్లె, తంగేడికుప్పం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 880 ఇళ్లకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందించి, వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ తరహాలో కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. అర్హులైతే చాలు నాయకుల ప్రమేయం లేకుండా వలంటీర్ల ద్వారా పథకాలు పంపిణీ జరుగుతోందన్నారు. నాయకులు, కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలోకే డబ్బులు జమ కావడం దేశంలోనే ప్రథమమన్నారు. ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా పథకాల పంపిణీ జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 600 గృహాలు కేటాయిస్తే తమ ప్రభుత్వం 4 వేల గృహాలు ఇచ్చామన్నారు. రేషన్‌కార్డులు , పింఛన్లు నాలుగు రెట్లు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్ పర్సన్ వనిత, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీ సభ్యుడు శరవణ, మండల కన్వీనర్ మురుగేష్, పాల్గొన్నారు.

జగనన్నతోనే భవిష్యత్తు

గుడుపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల భవిష్యత్తు బాగుంటుందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. ‘జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎగువ చిగర్లపల్లెలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. గతంలో చంద్రబాబు నిలుపుకోని హామీలు, ఇప్పుడు సీఎం మేనిఫెస్టోను అమలు చేసిన తీరును జనానికి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు నారాయణస్వామి, సర్పంచ్ గోవిందన్ తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారికి పట్టు వస్త్రాలను తీసుకెళుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


ప్రత్యేక హోమాల్లో ఎంపీపీ యువరాజు దంపతులు

ఆలయ వార్షికోత్సవంలో జెడ్పీ చైర్మన్

వి.కోట: మండలంలోని కమ్మేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ త్రిపుర సుందరీదేవి సమేత మల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రత్యేక పూజలు చేశారు. మొదట జెడ్పీ చైర్మన్ చేతుల మీదుగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, హోమాల్లో మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పాల్గొని స్వామివారి కృపను పొందారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా కుంభాభిషేక మహోత్సవం

మండలంలోని చింతమాకులపల్లెలో చౌడేశ్వరీ అమ్మవారి కుంభాభిషేక మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దీనికి ఎంపీపీ యువరాజు దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కలశాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహించిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో పాల్గొన్నారు.

ప్రజా సేవకే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు


మాట్లాడుతున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి

పుంగనూరు : ప్రజలకు సక్రమంగా సేవలందించేందుకే ప్రభుత్వం సచివాలయాలను ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీఓ రాజేశ్వరి, ఈఓపీఆర్‌డీ కృష్ణవేణితో కలిసి కుమ్మరనత్తం , గుడిసెబండ సచివాలయాలను తనిఖీ చేశారు. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అందిస్తున్న ఎరువులు, విత్తనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కపాడంమిట్టపల్లె హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజన పంనిణీని పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతకు శుభాకాంక్షలు


సదుం: జన్మదిన వేడుకల్లో వేణుగోపాల్‌రెడ్డి

సోమల: వైఎస్సార్‌సీపీ నేత పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డికి మండలానికి చెందిన పలువురు నేతలు సోమవారం పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సదుంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఐలా సూరి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు మస్తాన్‌వలీ, సోషల్ మీడియా కో–కన్వీనర్ షేక్ బాషా, నేతలు ఆటో ప్రసాద్, మునిరాజా, గురుప్రసాద్, శివకుమార్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్, నేతాజీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు.

విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రరెడ్డి

గంగవరం: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అవలంబించుకోవాలని మదర్‌థెరీసా కళాశాల కరెస్పాండెంట్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని మదర్‌థెరిసా కళాశాల విద్యార్థులు కీలపట్ల గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌ను సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ద్వారా వారం రోజుల పాటు కీలపట్లలోనే వలంటీర్లు వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కిషోర్ పాల్గొన్నారు.

సత్వరమే అర్జీల పరిష్కారం

సోమల: ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీఓ నాగరాజా ఆదేశించారు. సోమవారం మండలంలోని ఇరికిపెంట సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో మిడ్డేమీల్స్ రికార్డులు, నాడునేడు పనులను తనిఖీ చేశారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి మేనక, సర్పంచ్ రెడ్డప్ప, వైఎస్సార్‌సీపీ నేతలు సూర్యనారాయణరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

బస్సు–ఆటో ఢీ

రామకుప్పం: మండల కేంద్రం నుంచి వి.కోటకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు రాజుపేట సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

చంద్రమౌళి సేవలు చిరస్మరణీయం

కుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, విశ్రాంత ఐఏఎస్ అధికారి చంద్రమౌళి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. సోమవారం చంద్రమౌళి వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలో చంద్రమౌళి చిత్రపటం ఏర్పాటు చేసి, నివాళులర్పించారు. కుప్పం వంద పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, శెట్టిపల్లె వద్ద ఉన్న చెవిటి, మూగ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, నాయకులు మురుగేష్, మోహన్ రామ్, నందకుమార్, అవినాష్ పాల్గొన్నారు.

గుడుపల్లిలో..

గుడుపల్లి: విశ్రాంత ఐఏఎస్ అధికారి చంద్రమౌళి వైఎస్సార్‌సీపీకి, ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో చంద్రమౌళి వర్ధంతి నిర్వహించారు. ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: విశ్రాంత ఐఏఎస్ చంద్రమౌళి వర్ధంతి వేడుకలను రామకుప్పంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ పాల్గొన్నారు.

శాంతిపురంలో..

శాంతిపురం: చంద్రమౌళికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, నాయకులు చక్రపాణిరెడ్డి, కృష్ణమూర్తి, విజయకుమార్, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న భరత్


శాంతిపురంలో..